015

# SELF ASSESSMENT TERM 1 MODEL PAPER - 2024 - 2025

## తెలుగు

తరగతి : 5వ | (గరిష్ఠ మార్కులు : 50) | సమయం : 2½ గం॥

| విద్యా ప్రమాణాలు | I వినడం ఆలోచించి మాట్లాడటం | II చదవడం వ్యక్తపరచడం | III పదజాలం | IV స్వీయ రచన | V సృజనాత్మకత | VI ప్రశంస | VII భాషాంశాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| కేటాయించిన మార్కులు | 8 | 10 | 10 | 5 | 5 | 2 | 10 | 50 |
| పొందిన మార్కులు | | | | | | | | |
| గ్రేడు | | | | | | | | |

విద్యార్థి పేరు : GSRINFO-www.gsrmaths.in............ క్రమ సంఖ్య : ................

### I. వినడం ఆలోచించి మాట్లాడటం - మౌఖికం : (8 మార్కులు)

1) మీ బడిలో జరుపుకునే జెండా పండుగ గురించి చెప్పండి. 5

2) మీరు ఏదైనా ఊరు వెళ్ళడానికి ఏమేం సిద్ధం చేసుకుంటారో చెప్పండి. 3

### II. చదవడం - వ్యక్తపరచడం : (10 మార్కులు)

3) కింది వాక్యాలను చదవండి. ఖాళీలను పూరించండి. 3

రైతు మట్టిని దున్నుతాడు. పంటలు పండిస్తాడు.
శ్రమశక్తితో యంత్రాలను నడిపించేవాడు శ్రామికుడు.
శత్రువులు రాకుండా సరిహద్దులను కాపాడేవాడు సైనికుడు.

అ) రైతు పంటలను పండిస్తాడు.
ఆ) శ్రమశక్తితో యంత్రాలను నడిపేవాడు శ్రామికుడు
ఇ) సరిహద్దులను కాపాడేవాడు సైనికుడు.

GSRINFO-www.gsrmaths.in

4) కింది పదాలను చదివి, వాక్యాలలోని ఖాళీలలో సరియైన పదాలను రాయండి. 4

(మెరిశాయి – పక్షి – విద్యుత్ సరఫరా – ప్రయత్నించింది)

అ) రవి కళ్ళు ఆనందంతో మెరిశాయి.
ఆ) పక్షి తీగలో ఇరుక్కుపోయింది.
ఇ) పక్షి ఎగరడానికి ప్రయత్నించింది
ఈ) విద్యుత్ సరఫరా ఆపివేసి తీగల నుండి పక్షిని రక్షించారు.

5) కింది గోడ ప్రకటన పత్రం చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

స్వాగతం
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
కొచ్చెర్ల
తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశము
తేది : 14 - 11 - 2024
సమయం : ఉ॥ 10గం॥ నుండి
ఇట్లు
ప్రధానోపాధ్యాయులు

అ) పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమం ఏమిటి?

తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశము

ఆ) పాఠశాలలో జరిగే కార్యక్రమం ఏ తేదీన జరుగుతుంది?

14.11.2024

ఇ) ఆహ్వానం పలుకుతున్న పాఠశాల పేరేమిటి?

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కొచ్చెర్ల.

## III. పదజాలం : (10 మార్కులు)

GSRINFO-www.gsrmaths.in

6) కింది పదాలు చదవండి. కొండవాగు పాఠంలో కవి వేటిని వేటితో పోల్చాడో జతపరచండి. పూర్తి వాక్యాలుగా రాయండి. 3

అ) బండ — కొండపల్లి బొమ్మలు

ఆ) ఇళ్ళు — ఏనుగుల బారులు

ఇ) మేఘాలు — సింహాసనం

బండ సింహాసనంలాగా ఉంది.
ఇళ్ళు కొండపల్లి బొమ్మల్లా ఉన్నాయి
మేఘాలు ఏనుగుల బారులు లోనే వరుసగా నడుస్తున్నట్లు ఉంది.

7) కింది పదం ఆధారంగా అంత్యాక్షరి రాయండి.

మహి – హిమం మంచం 1

8) సూర్యుడు పదానికి సొంతవాక్యం రాయండి. 1

సూర్యుడు తూర్పున ఉదయించును. లేదా
సూర్యుడు ఆరోగ్య ప్రదాత.

9) కింది వాక్యాలలో గీత గీసిన పదానికి అర్థం రాయండి. 1

దుఃఖశాంతి తథాగతా! బుద్ధుడా!

10) కింది సామెతను సరైన పదాలతో పూరించండి. 1

కాకి పిల్ల కాకికి ముద్దు.

11) బంక మట్టితో చేసే బొమ్మల పేర్లు రెండింటిని రాయండి. 1

రేడియో వినాయకుడు, యంత్రం

12) కింది పదంలోని అక్షరాలను సరిచేసి పదాన్ని అర్థవంతంగా రాయండి. 1

రతతిగ తరగతి

13) 'కోమలి' పదంలోని మొదటి అక్షరంతో ప్రారంభమయ్యే పదాలను రెండింటిని రాయండి. 1

కోతి కోకిల

## IV. స్వీయరచన : (5 మార్కులు)

www.apbadi.net

14) 'ఏ మంచి పూవులన్ ప్రేమించినావో' అని గేయంలో ఉంది కదా! మీకు తెలిసిన పువ్వుల పేర్లు రాయండి. 2

మల్లెపూలు, గులాబీ పూలు, సన్నజాజి పూలు, విరజాజి పూలు, బంతిపూలు, లిల్లీ పూలు, చామంతులు, పొన్న పూలు.

15) భవిష్యత్తులో నీవు ఏమవ్వాలనుకుంటున్నావు? దానికి నీవు ఏం చేస్తావు? 3

భవిష్యత్తులో నేను మంచి ఉపాధ్యాయుడిని అవ్వాలనుకుంటున్నాను. అందుకు నేను ఇప్పటి నుండి శ్రమిస్తాను. ఎంతో జ్ఞానాన్ని పొందటానికి ఎన్నో గ్రంథాలు చదువుతాను.

## V. సృజనాత్మకత : (5 మార్కులు) 3

16)అ) కింది గేయాన్ని పొడిగించి రాయండి.

మామిడి పండు మాకిష్టం
మామిడి మొక్కను నాటేస్తాం
జామపండు మాకిష్టం
జామ మొక్కను నాటేస్తాం
సపోటా పండు మాకిష్టం
సపోటా మొక్కను నాటేస్తాం
గులాబి పువ్వు మాకిష్టం
గులాబి మొక్కను నాటేస్తాం

ఆ) బాలకార్మిక నిర్మూలనకు 2 నినాదాలు రాయండి. 2

పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి
పని వద్దు - బడి ముద్దు.
పని మానేద్దాం - చదువుకుందాం.

VI. **ప్రశంస : (మౌఖికం) (2 మార్కులు)**

17) జానపద కళలను ప్రదర్శించే కళాకారులను మీరు ఏవిధంగా గౌరవిస్తారు? ఏవిధంగా ప్రశంసిస్తారో చెప్పండి. 2

VII. **భాషాంశాలు : ( 10 మార్కులు)**

18) కింది పేరాను చదవండి. (.) గుర్తును సరైనచోట ఉంచండి. 2

సరళ నాలో తరగతి చదువుతున్నది• ఒక రోజు బడికి వెళుతూ ఉంది• ఒక ముసలాయన రోడ్డు దాటలేక ఇబ్బంది పడుతున్నాడు•సరళ ఆయన చేయి పట్టుకుని జీబ్రా క్రాస్ గీతల మీదుగా రోడ్డు దాటించింది•

GSR INFO - www.gsrmaths.in

19) కింది వాక్యాలలో నామవాచకాలు గుర్తించి, ఖాళీలలో రాయండి. 2

అ) దివ్య ఆటలు ఆడింది. (దివ్య)

ఆ) నేను నిన్న విజయవాడ వెళ్ళాను. (విజయవాడ)

20) కింది వాక్యాలను పరిశీలించండి. ఖాళీలలో సరైన సర్వనామాన్ని రాయండి. 2

అ) ఆనంద్ చెరువుకు వెళ్ళాడు. అతడు చేపలు పట్టాడు.

ఆ) సిరి సంగీతం నేర్చుకుంది. ఆమె పాటలు బాగా పాడుతుంది.

21) కింది వాక్యంలో విశేషణం గుర్తించి, ఖాళీలో రాయండి. 1

రాము పెద్ద పుస్తకం తెచ్చాడు. (పెద్ద)

22) కింది వాక్యంలో క్రియాపదం గుర్తించి, ఖాళీలో రాయండి. 1

సిరి, లావణ్య ఆటలు ఆడుతున్నారు. (ఆడుతున్నారు)

23) కింది వాక్యాలను చదవండి. వాక్యాలలో కర్త, కర్మ, క్రియ పదాలను గుర్తించండి. 2

అ) లలిత సంగీతం నేర్చుకుంది.

ఆ) సుస్మిత మొక్కలు నాటింది.

| కర్త | కర్మ | క్రియ |
|---|---|---|
| లలిత | సంగీతం | నేర్చుకుంది |
| సుస్మిత | మొక్కలు | నాటింది |